# గజిబిజి

కన్నడ మూలం:
**అనుపమా నిరంజన**

అనువాదం:
**కల్యాణి**

న ల్లటి తారురోడ్డుమీద పచ్చటి అంబాసిడర్, కారుకు రెండువేపులా ఏపుగా పెరిగిన వృక్షాలు, పైన పచ్చటి ఆకులతో నిండిన రెమ్మల తోరణం, ఎండలో చల్లగా వింజామరల్లా ఆ చెట్లు వీచే చల్లటి గాలి మనోల్లాసకరంగా ఉంది పరిగెత్తుతున్న కారుకు దోవ పొడుగూతా ఇదే దృశ్యం స్వాగతం ఇస్తోంది ఆకుల మధ్యలో నుండి తొంగి చూస్తున్న సూర్యుడు, నేల మీద వెలుగునీడల, దాగుడు మూత లాడుతున్నాడు

"వెలుగు— నీడ! ఎంతటి అందం!"

అన్నాడు సదానందం కారు డ్రైవ్‌చేస్తున్న అతని పక్కలో అయినా కొంచెం దూరంలోనే కూర్చున్న సరళ అతని వేపు తిరిగి నిర్వికారమయిన కంఠంతో "వూఁ" అంది

"వూ" ఇదీ మనిషి జీవితం లాగానే ఉందికదా?"

అతని ప్రశ్న వినగానే బెదిరిన లేడిలా అయింది సరళ 'ఎలాంటి మాట అది' అనుకుంది జీవితంలో వెలుగు— నీడ, సుఖం — దుఃఖం బతుకు— చావు, వీటి గురించే ఇలా అన్నారా? లేక ఆయనకి తన, మోహనుడి విషయం తెలిసిందా? ఆ ఆలోచన రాగానే చిన్నగా వణికిపోయింది సరళ ఉహుఁ, ఆ నల్లటి నీడలు ఇప్పుడు తన జీవితం మీద పడకూడదు కొత్తగా పెళ్ళయిన యువతి తను తన జీవితానికి వెలుగు కావాలి, సుఖంకావాలి నీడకాదు, బాధకాదు

తన ఆలోచనల్లో మునిగిపోయిన భార్యవేపు జరిగి సదానందం మృదువుగా అడిగాడు,

"నిద్ర వస్తోందా సరూ?"

ఆ ప్రేమవాహిని ఆమె హృదయంలోనే దాక్కున్న జ్ఞాపకాలను పైకి లేపింది సరళ కళ్ళు మూసుకుని వెనక్కి జారగిల పడింది

"నిద్రపో బండీపురం ఇంకా పదిమైళ్ళుంది అప్పుడు లేపుతాను!"

నిద్ర! నిద్ర పడుతుందా? జ్ఞాపకాల భూతాన్ని ముక్కలు ముక్కలుగా చేసి రూపుమాపేవరకూ తన కెక్కడిది విశ్రాంతి?

మూసుకున్న రెప్పల అడుగున చీకటి

ఒక రోజున చీకటి పడుతూండగా మోహన్ వచ్చాడు ర్యాలీసైకిల్, దానిముందు పేముబుట్ట, తెల్లగళ్ళ చొక్కా, తెల్లటి కాటన్ ప్యాంటు, చెప్పులు ఎంతో సాదాగా ఉన్నాడు అంత పొడగరి కాని అతని సంతోషంతో ఎత్తి కనిపించేవి నవ్వుతున్న పెదవులు.

"రామచంద్రం ఉన్నాడా?" అనడిగాడతను గేటు దగ్గరే నిల్చున్న సరళ

"అన్నయ్య ఇంట్లో లేడు షటల్‌కాక్ మ్యాచ్ ఉందికదా, అక్కడికే వెళ్ళాడు" అని జవాబిచ్చింది

బుట్టలో నుండి రెండు పుస్తకాలను తీసి ఇస్తూ అతనన్నాడు:

"పుస్తకాలు తీసుకు రమ్మన్నాడు ఇచ్చేస్తారా?"

సరళ పుస్తకాలనందుకుంది. అవి తన కిష్టమయిన నవలలు చిరుకోపంతో ఆమె మోహనుడిని అడిగింది

"ఇవి అన్నయ్య కోసమా?"

చిన్నగా మందహాసం చేస్తూ అతనన్నాడు

"కాదు మీకోసం"

అతని కళ్ళలోకి చూసిన సరళ తలదించుకుంది 'మీకోసం' అన్నాడతను ఆమె హృదయం మృదువుగా కంపించింది

"అవును అన్నయ్యతో చెప్పాను, సెలవులు వచ్చాయి, పొద్దుపోవటంలేదు, ఏవయినా నవలలు తెచ్చిపెట్టు అని వాడు మీకు చెప్పాడు" అంటూ పుస్తకాల నోమారు చూసి "చాలా థ్యాంక్స్" అంటూ లోపలికి పరిగెత్తింది

పుస్తకం పట్టుకుని కూర్చున్న కూతుర్ని భోజనానికి లేపటం కూడా తల్లికి కష్టమనిపించింది.

"అన్నయ్యనూ రానివ్వమ్మా ఇద్దరం కలిసి భోంచేస్తాం"

"ఏం పాడు పుస్తకాలో ఏమిటో" అని గొణుక్కుంటూ ఆమె లోపలికి వెళ్ళారు

హఠాత్తుగా వో వాక్యం కిందున్న పెన్సిలు గీతను గమనించింది సరళ ఆ వాక్యాన్ని మళ్ళీ మళ్ళీ చదివింది సరళ "మనిద్దరి చూపులూ ఏకమయినపుడు అది ప్రేమకు నాంది అని తెలియలేదానీకు?"

సరళ పుస్తకం మూసిపెట్టింది వాక్యం కింద గీసిన వారెవరో అనుకుంటూ పుస్తకం మొదటి పేజీ తెరచింది 'మోహన్' అన్న అక్షరాలు కనబడ్డాయి ఆమె బుగ్గల్లోకి వెచ్చటి ఆవిరి వచ్చింది

రాత్రి భోజనాలప్పుడు రామచంద్రం అన్నాడు

"మోహనుడికి పుస్తకాల పిచ్చి!"

"నాకూ అంతే" అని సరళకు చెప్పాలనిపించినా చెప్పలేక పెదవి కొరుక్కుంది

మోహన్ ఎన్నోమార్లు వారింటికి వచ్చాడు. సరళ అతనితో ఎన్నోమార్లు మాట్లాడింది, కబుర్లు చెప్పింది. పుస్తకాల విషయం రాగానే రామచంద్రం—

"సాహిత్యం అనగానే నేను వెళ్ళిపోతాను మీరు ఇద్దరూ ఎంతసేపయినా మాట్లాడుకోండి నాకు దాని విషయం బొత్తిగా తెలియదు" అనేవాడు. అతని మాటకందరూ నవ్వేవారు

అసలే సరళ అందగత్తె ఇప్పుడు అలంకరణలో మరింత ఆసక్తి చూపింది మోహన్ ఎలాగేనావుండనీ, ఏమేనా మాట్లాడనీ, అది ఆమెకు ప్రియమే!

ఓ రోజు తల్లి కొడుకు నడిగారు:

"మోహన్‌ది ఏం కులమబ్బాయ్?"

రామచంద్రం నవ్వుతూనే జవాబిచ్చాడు:

"ఏం? మనవాళ్ళే"

"ఏంలేదు వూరికేనే అడిగా మంచి అబ్బాయి" అన్నా రామె ఆ మాటలు విని సంతోషంతో పొంగిపోయింది సరళ

వెలుగు— నీడ

వెలుగయ్యాక నీడ రావే రావాలా?

ఆ రోజు సాయంకాలం రామచంద్రం ఇంట్లో లేడు మోహన్ వచ్చాడు

"రండి అన్నయ్య లేకపోతే మీరు లోపలికి రాకూడదా?" అంది సరళ చిరునవ్వుతో

వెనక్కి తిరిగిన మోహన్ లోపలికి వచ్చాడు సరళ కాఫీ తెచ్చి టేబిల్‌పైన ఉంచింది అతను వో పుస్తకం తిరగేస్తూ కూర్చున్నాడు ఆమె కేమనిపించిందో ఏమో, అతనిదగ్గరకు వెళ్ళి అతని చేతిపైన తమకోమలమయిన చేతిని ఉంచింది కొరడాదెబ్బ తిన్నవాడిలా మోహన్ తనచేతినిలాక్కుని నిలబడ్డాడు. అంతే ఆశ్చర్యంతో అతని కళ్ళలోకి చూసింది సరళ మోహన్ మెల్లిగా "రామచంద్రాని కెలాగో అలాగే మీరు నాకూ చెల్లెలన్న భావంతో చనువుగా ఉన్నాను మీరు పొరబాటుగా భావిస్తే నన్ను క్షమించండి మావూళ్ళో నా భార్యవుంది" అన్నాడు

మాటమాటకు పెరిగిపోయిన కోపం ఆఖరికి జ్వాలాముఖి అయి అతనికో చెంపపెట్టిచ్చింది సరళ కోపంతో వణికిపోతూ, ఏడుపు మధ్యలో "ఛీ! మోసగాడా!" అంటూ లోపలికి పరిగెత్తుకు వెళ్ళింది ఆమె నిర్మించిన రంగురంగుల కాంతి గోపురం చిన్నాభిన్నమయింది

సదానందం కార్ హార్న్ చేశాడు ఆ చప్పుడుకు మెలకువ వచ్చింది సరళకు కళ్ళు తెరుచుకుని కూర్చుంది ఓ అడవి మధ్య మెల్లిగా రోడ్డును దాటుతోంది మైదానం వెనకబడి అడవి మొదలవటాన్ని గమనించింది సరళ అరణ్యపు చల్లటి గాలి తగులుతోంది.

"ఈ అడవిలోనేనా మనం మృగాలను చూడటము?" అని అడిగింది భర్తను

"ఊఁ, ఇంక పోనుపోను దట్టమవుతుంది అడవి దాన్ని చూసివిభ్రాంతపడతావ్ సరూ"

అప్పుడు తన ఇష్టాయిష్టాల నెవరూ అడగలేదు, అనుకుంది సరళ మోహన్ ఆమె జీవితం నుండి నిష్క్రమించాక, మిన్నువిరిగి తలమీద పడ్డట్టే బాధపడింది సరళ బెంగతో చిక్కిపోయింది తల్లి,

"దానికి పెళ్ళి చేస్తే సరిపోతుంది రాఘూ ఏ వయసుకో ఎక్కడుండాలో అక్కడలేకపోతే ఆడదాని బతుకు వ్యర్థంబాబూ" అన్నారు.

అప్పుడే మోహనుడి మాట ఎత్తారామె,

"ఎందుకో మరి అతను ఇంటికే రావటంలేదే?"

"అతనికి తీరిక ఎక్కడిది? వూరి నుండి భార్యను తీసుకుని వచ్చాడు.

ఆమె తల్లి నిరాశతో నిట్టూర్చారు. ఆ సమయం లోనే సదానందం, అతని తల్లీ, తండ్రీ సరళను చూడటానికి వచ్చారు. అమ్మాయి నచ్చిందని ముహూర్తం నిశ్చయించారు. పొడుగ్గా, పచ్చగా అందంగా ఉన్న సదానందాన్ని అందరూ ఇష్ట పడ్డారు. సరళకూడా ఇష్టపడిందనే భావించారు. "నాకిప్పుడు పెళ్లి వద్దమ్మా" అని తల్లిని బ్రతి మాలుకొంది సరళ. కాని ఆమె కోపంతో "ఎలాంటి మాటలంటున్నావు తల్లీ! మంచి సాంప్రదాయం, మన్మధుడిలాంటి అబ్బాయి. ఇంకా ఏంకావాలి నీకు? కావాలన్నప్పుడు సంబంధాలు వెతకటానికి మీ నాన్నగారు ఉన్నారా?' అని వెంటనే రోదించ సాగారు. తండ్రి జ్ఞప్తికి రాగానే మరో మాట అనకుండా పెళ్ళికి ఒప్పుకుంది సరళ. పెళ్ళి అయి పోయింది.

*　　*　　*

కారు హఠాత్తుగా ఆగింది, ఓ చిన్న బంగళా ముందు. సరళ 'రహదారి బంగళా' అని రాసి ఉన్న బోర్డును చూసింది. అంతవరకూ లోపలే అణగి వున్న అలసటంతా పైకి వచ్చింది. గదికి వెళ్లి మొహం కడుక్కుంది. ఆ తరువాత పడకమీద వాలి పై కప్పునే తదేకంగా చూడసాగింది.

సదానందం "నీ మనసుకు తృప్తయ్యేవరకూ అలా తిరిగి వద్దాం— బండీపురం, వూటీ, కొడై కెనాల్ ఇంకా నీకెక్కడికి వెళ్ళాలనుంటే అక్కడికి వెడదాం." అన్నాడు.

నిజానికి ఇది వారి హనీమూన్. కాని అడవిలో ఏం విహారం? దానిలో సరళకేమాత్రం ఆసక్తి లేదు. సదానందానికి ఒకటే ఉత్సాహం. మేరు వంతటి ధైర్యస్థుడతను, అతి భీరువు ఆమె.

జోళ్ళ చప్పుడుతో సరళ తలుపువేపు చూసింది. సదానందం లోపలికి వచ్చాడు. తలుపులు ముందుకు లాగి ఆమెను దగ్గరకు లాక్కుని ముద్దు పెట్టు కున్నాడు.

"ఇకలే సరూ. కాఫీ తాగి బయలుదేరుదాం. జీప్ లేదట. మన కార్లోనే అడవిలోపలికి వెడదాం."

"మనిద్దరమే?"

"ఉహు. మనతో ఓ రేంజర్ వస్తారు. తోవ చూపాలికదా మరి."

సరళ తల దువ్వి జడవేసుకుంది. ఆకు పచ్చటి చీర కట్టుకుంది. అడవిలోని ఆకుపచ్చను ప్రతిబిం బించే ఆకుపచ్చటి చీర. వారు బయటి కొచ్చే సరికి కారు దగ్గర నల్లగా, పొట్టిగా ఉన్న వో వ్యక్తి నిల్చున్నాడు. తీక్షణంగా ఉన్న చిన్న చిన్న కళ్ళు అతనివి. ఖాకీ ప్యాంటు, కోటు, అదే రంగులో వున్న హ్యాట్ ధరించాడతను. చేతిలో వో తుపాకి ఉంది. దాన్ని చూసే సదానందం అడిగాడు.

"ఇదేమిటి, అడవిలో మృగాల్ని చంపకూడదని నియమం ఉందికదా?"

"అవును. కాని ఇది ఆత్మరక్షణకోసం. సాధార ణంగా దీని అవసరం తగలదు. అయినా రేంజర్ దగ్గర వో తుపాకి ఉండాలని రూల్స్."

అతని మాటల్లోని హాస్యాన్ని మెచ్చుకుంటూ సదానందం అడిగాడు, "మీ పేరు?"

"అయ్యన్న."

దంపతులు ముందు, అయ్యన్న వెనక సీట్లో కూర్చున్నారు. కారు నెమ్మదిగా తారు రోడ్డును వదిలిపెట్టి, అడవిలోని కాలిదోవలో చలించసాగింది. ఒక్క వాహనం వెళ్ళేంత చోటు ఉంది అంతే. దోవ కటు ఇటూ ఏపుగా పెరిగిన గడ్డి, రాళ్ళు, మట్టిదిబ్బలూ వెనక్కి పోతున్నాయి.

వూరికే అటూ ఇటూ చూస్తున్న అయ్యన్న, కారు నెమ్మదిగా నడవటం గమనించి

"కారుకు క్లియరెన్స్ తక్కువ. ఇలాంటి

అకస్మాత్తుగా కనిపించటం సరికదా, అసలు రెండు మూడు మైళ్ళు దాటినా ఏ మృగమూ వారి కంట పడలేదు. సూర్యుడు పడమరకు తిరిగి పోయాడు. అరుణవర్ణం ఆకాశంపైన చిత్రాలను రచించింది. చెట్లన్నీ బంగారు కొలనులో స్నానం చేసి వచ్చినట్టుగా మెరిసిపోతున్నాయి.

అంతలో అయ్యన్న "అదుగో, నెమలి అక్క డుంది చూడండి" అన్నాడు. కారు ఆగింది. కారుకు వో పదిగజాల దూరంలో పింఛం విప్పుకున్న నెమలి ఒకటి తన జంట నెమలివంక వయ్యారంగా




రోడ్డుకు జీపు, వ్యానులే సరిపోతాయి కదండి?" అన్నాడు.

రోడ్డు వంకర వంకరగా ఎన్నో మలుపులతో సాగుతోంది. పోను పోను అడవి మరింత దట్టం కాసాగింది. ఎత్తుగా పెరిగిన చెట్లు ఆకాశాన్నంటు తున్నట్లున్నాయి. పొడుగ్గా, ఏపుగా పెరిగిన చెట్లు వరసగా, వంకర్లు వంకర్లుగా తిరుగుతున్నట్టని పించింది సరళకు.

"రెండువేపులా చూస్తూ ఉండండి. అక స్మాత్తుగా ఏనుగు కనిపించ వచ్చును." అని మెల్లగా అన్నాడు అయ్యన్న.

చూస్తోంది.

స్త్రీ— పురుషుడు, ప్రకృతి— పురుషుడు.

సరళకూడా ఆ రోజున అలాంటి చీరే కట్టు కుంది. పెళ్ళయ్యాక మొదటిరాత్రి అది. ఆమె ఆనందంగా ఉండాల్సింది. ప్రేమలో కరిగి, తన్ను తానే మర్చిపోవాల్సిన తరుణ మది. కాని ఏవో కరాళచ్ఛాయలు ఆమెను దుఃఖితను చేశాయి.

సదానందానికి ప్రేమామృతాన్ని కురిపించాలని ఆశ, ఆమెకు ప్రేమంటే జుగుప్స. ఆమె చేతుల్తో మొహం కప్పుకుని ఏడవసాగింది. సదానందం ఆశ్చ ర్యంతో

"ఏమిటయింది సరళా? నాతో చెప్పు!" అన్నాడు.

వెక్కిళ్ళ మధ్యనే ఆమె "ఏమీలేదు. నాకేమిటో ఇదిగా ఉంది. నన్ను బలవంతం చేయకండి."

సదానందం తెల్లబోయాడు. కోపం, జాలి కలిగాయతనికి. బలవంతంగా పువ్వుని నలిపివేయలేడతను. ప్రేమతోనే ఆమె భయాల్ని తొలగిద్దామనుకున్నాడు. అయినా ఆమె విచిత్రమయిన ప్రవర్తన కుతూహలాన్ని రేకెత్తించింది.

ఓ మారు అడిగాడు,

"పెళ్లికి ముందెవర్నైనా ప్రేమించావా సరళా?"

సరళ మనసులోనే వణికిపోయింది. కాదు. అది ప్రేమ కాదు. ఉన్మాదం, పిచ్చి అది. అతనివేపు చూడకుండానే అన్నది,

"లేదు. మరి మీరో?"

సదానందం పకపకా నవ్వాడు.

"ఎంతో మంది అమ్మాయిల్ని చూశాను. కాని 'భార్య' అన్న దృష్టితో ప్రేమించినది నిన్ను మాత్రమే!"

సరళ సమాధానంతో నిట్టూర్పు వదిలింది.

చల్లటి గాలికి ఆమె ముంగురులు రేగి నుదుటి మీద పడ్డాయి. కారు ముందుకు సాగిపోయింది. ఇంకో పదిగజాలు వెళ్లేసరికి నాలుగయిదు లేడి పిల్లలు కనిపించాయి. సదానందం అనుకున్నాడు— 'జూ'లో కూడా ఈ మృగాలున్నాయి. అక్కడ లేని కొత్తదనం ఇక్కడేముంది? మానవునికి దుర్గమమయిన అడవి, కొత్త కొత్త సాహసాల పిచ్చి వింతగా ఉంది!

అంతలో ఓ జీపు వారికి ఎదురు వచ్చింది. అడవిలో షికారు ముగించుకుని వస్తున్న ప్రయాణీకులు వారు. వారిని అయ్యన్న అడిగాడు,

"ఏనుగుని చూశారా?"

"ఆ. కుడివేపునున్న నీటివాగు పక్కన ఓ మగ ఏనుగు నీరు తాగుతోంది."

ఏనుగుని చూసిన వారి మొహంలో ఏదో రకమయిన గర్వం, దేన్నో సాధించిన తృప్తి, విజయోత్సాహం.

"నిజంగానే ఇది Wild goose Chase"

# గజరాజు

అన్నాడు సదానందం.

"అలా అనకండి. కొంతమంది నాలుగయిదు మార్లు వచ్చినా ఏనుగు కనబడక పోవటం కూడా కద్దు."

"వాళ్ళు దురదృష్టవంతులు."

తను దురదృష్టవంతురాలన్న విషయంలో సరళకేమాత్రం సందేహం లేదు. లేకపోతే తను పుట్టిన దల్లా ఇల్లా అవతుందా? ప్రేమ అనుకుని దగ్గరికి వెడితే అది భ్రమ అయింది. మోహన్ ఎంతటి మోసగాడు! మోహన్నే ఏమిటి? మగవాళ్ళంతా అంతే. పువ్వుల్ని ఆకర్షించటం దగ్గరకు వచ్చాక నలిపి పారేయటం అదే వారిపని. మోహన్ ఒక్కమారయినా ఆ విషయం చెప్పలేదే! కనీసం అన్నయ్య కయినా ఆ విషయం తెలియవద్దూ? తల్లి వివేకం ఎక్కడికి పారిపోయిందో అప్పుడు? అందరూ కలిపి ప్రవాహం మధ్యలో వదిలిపెట్టారు! మర్చిపోదామనుకున్న కొద్దీ మానని గాయంలా బాధ పెడుతుంది.

"అదుగో" అని అయ్యన్న ఉత్సాహంతో చిన్నగా కేకపెట్టాడు. సరళా సదానందం అతను చూపిన వేపు చూశారు. ఎత్తుగా ఉన్న దిబ్బమీద, చెట్ల మధ్యలో ఓ నల్లటి గజరాజు చెట్ల ఆకుల్ని తుంపి నోట్లో పెట్టుకుంటోంది. భవ్యత, గాంభీర్యాలకు మరో మారుపేరు 'కరి' అనుకున్నాడు సదానందం. గొలుసులతో బంధింపబడిన ఏనుగు కాదిది. స్వతంత్ర వనవిహారి.

సరళకు తన జీవితం సార్థకమయింది అనిపించింది.

సదానందం "ఏనుగు కారు దారికి అడ్డంవచ్చి గొడవచేయదా అయ్యన్నగారూ?" అనడిగాడు.

"ఒక్కోమారు అల్లా కూడా అవుతుంది. అప్పుడు ఆకాశంలోకి తుపాకి పేలుస్తాం. బెదిరిపోయి ఏనుగు పరిగెత్తుతుంది. మనమూ రివర్స్ గేర్ వేసి వెనక్కి పోవాలి. డ్రైవర్ ధైర్యంగా ఉంటే మరేం భయంలేదు. ఇక వెనక్కిపోదామా? ఏనుగుని చూశాంకదా!" అన్నాడు అయ్యన్న.

"భయపడకండి. వీరా డ్రైవర్ ధైర్యశాలి" అంటూ చిన్నగా నవ్వాడు సదానందం.

చీకటి అడవిని నలుచెరంగులా కమ్ముకోసాగింది. దట్టంగా ఉన్న చెట్లు నల్లటి తెరను కప్పుకున్నాయి. ఎత్తు పల్లాలుగా ఉన్న ఆ దారి నిర్జనంగా ఉంది. కీచురాళ్ళ చప్పుడు ఆ నిశ్శబ్దనిశీధిలో స్పష్టంగా వినిపిస్తోంది. చెట్లకు రాసుకుంటున్న గబ్బిలాలను చూసి సరళ మనస్సు వణికింది. ఎంతో రమ్యంగా కనబడిన ప్రకృతి ఇప్పుడు రుద్రంగా, భయానకంగా, బీభత్సంగా ఉంది.


భయం పెరగా ఆమె కళ్ళముందు నాట్యమాడింది. ఇక భయం దేనికి? అబద్ధం చెప్పి, మోసం చేస్తే భయపడాలి. సదానందానికి అంతా చెప్పెయ్యాలి. ఆయన తప్పక క్షమిస్తారు. అప్పుడు తన మనస్సు తేలికపడుతుంది. ఈ బాధ తగ్గుతుంది. మగవాళ్ళంతా ఒక్కలా ఉంటారనుకున్నదే, ఎంత పొరబాటది! తన సదానందం అలాంటివాడు కాదు. అతను సహృదయుడు, క్షమాశీలుడు, ఉదాత్తమయిన మనస్సు కలవాడు, ఆ గజరాజు లాగానే ధీశాలి, అనిపించింది సరళకు.

లేకపోతే ఆ మొదటి రాత్రి "నన్ను బలవంతం చేయకండి" అంటే ఆయన దయతో ప్రవర్తించలేదా? పశువులా హింసించి తన కోరిక తీర్చుకుందామనిపించలేదే ఆయనకు! ఆ తరువాత కూడా తన్ను కొట్టుకు తీసుకెళ్లి కావలసిన వీరన్నీ కొనిపెట్టారు. "నీకు కావాల్సింది తీసుకో సరళా. నువ్వు సంతోషంగా ఉండటమే నాకు ముఖ్యం" అని కూడా అన్నారు. అతని ప్రేమ చూసి ఏడుపు వచ్చిందామెకు. "భార్య అన్న దృష్టితో ప్రేమించినది నిన్ను మాత్రమే" అని కూడా అన్నారు. ఎలాంటి నిష్కల్మషమయిన అనురాగం ఆయనది! దానికి బదులుగా నేను ఆయనకి ఇచ్చినది చిరాకు, విసుగుదల. నా విసుగుదలని పోగొట్టటానికి "ఎక్కడికయినా పోదాం" అన్నారు. కాని ఒక్కమారు అయినా ఆయన కోరికన్ని తీర్చానా? ఆయన్ని సంతోషపెట్టటానికి ప్రయత్నించానా? ఆయన నాకంతా ఇచ్చారు. కాని నేనాయనకేమీ ఇవ్వలేదు. దేవుడా, నాకిలాంటి బుద్ధి ఎందుకిచ్చావ్? ఆయన్ని సుఖపెట్టాలి. అంతకన్నా నాకింకేమీ వద్దు. ఆయన ప్రేమఋణాన్ని తీర్చాలి అనుకుంది సరళ.

అంతలో కారు ఆగిపోయింది. సదానందం దిగి బ్యానెట్ తీసి బ్యాటరీ సాయంతో రిపేరు చేశాడు. అయ్యన్న కారుని తోశాడు. అయినా కారు కదలలేదు. తన ప్రయత్నాలు విఫలమవటంతో కొంచెం కంగారు పడ్డాడు సదానందం.

"ఇప్పుడేం చేద్దామండి?" అనడిగింది సరళ, ఏడుపు నాపుకోవటానికి ప్రయత్నిస్తూ. సదానందం సిగరెట్ ముట్టించి పొగ వదులుతూ "మిస్టర్ అయ్యన్నా, ఇప్పుడు మనం వెనక్కి ఎలా వెళ్ళటం చెప్పండి." అన్నాడు.

"ఇంకో గంటా, రెండు గంటలు చూసి మన కోసం వెతుకుతూ వస్తారు. అంతదాకా ఇక్కడే మన ముకాం."




# కేశవర్ధిని

## నిడుపైన నిగనిగలాడు కేశములకు

మా ఇతర తయార్లు

- కేశవర్ధిని రెడి మిక్స్డ్ హేర్ ఆయిల్
- కేశవర్ధిని షాంపూ (రోస్ & చందనం)
- సౌగంధిక ఫ్లవర్ డస్ట్ & బేతింగ్ పౌడర్





నిరాశ చెందవద్దు

దాంపత్య జీవితంలోని బలహీనతగూర్చి మీరు చింతపడవద్దు


## జీవన స్పెషల్

రుచిమైన ఆయుర్వేదటానిక్. ఉత్తమగుణములుగలది. కోల్పోయినశక్తి నిచేకూర్చి దాంపత్య జీవితాన్ని ఆనందమయం చేస్తుంది. స్త్రీలు ప్రసవానంతరం "జీవన స్పెషల్" సేవించిన, యౌవనులుగా నుందురు.

ఎక్కువ ఫలితానికి :-

పౌష్టికాహారం మంచిది — కావలసినంత దేహ వ్యాయామము చేయవలెను — ప్రగుడు వాడరాదు.

**ముఖ్య గమనిక :** జీవన స్పెషల్ మీ దేహాన్ని తొందరగా పోషించు శక్తిగలది కాబట్టి మూడు వారములు సేవించిన తర్వాత ఒక వారంరోజులు మానివేయుట చాల అవసరం. లేనియెడల లావైపోదురు. లేక దాంపత్య వాంఛ అధికమగును. ఆరోగ్యం, బలం చేకూరినవెంటనే మానివేయవలెను. 450 గ్రాముల ప్యాకింగ్‌లో లభించును. ధర రు. 20/-



## అమృత లేపనం (పురుషులకు మాత్రము)

దాంపత్య జీవితములో తీవ్రమైన లేక జీర్ణించిన అన్ని రకాల బలహీనతలకు శక్తివంతమైన ఔషధము. (పై పూతకు మాత్రము) 25 M.L.L. సీసా 1 కి ధర రు. 10/- నికరం.

ఉచిత కరపత్రములకు వ్రాయండి ఉత్తరములు ఇంగ్లీషులో వ్రాయవలెను. అన్ని ఆర్డర్లతోపాటు ఔషధము ధరలో సగం పంపవలెను. మిగతమొత్తమునకు వి. పి. పి. పంపబడును ప్యాకింగు మరియు పర్వార్డింగ్ ఛార్జిలు అదనం. *Orders to:*

**Jeevamritham Oushadha Sala,**

CALICUT-1.(S.India)

Chief Physician: Dr. K. N. RAMDAS Phone 2419 & 3607

**గమనిక :** ఆంధ్ర, మధ్యప్రదేశ్ మరియు ఒరిస్సాలోని అన్ని ముఖ్య పట్టణములకు స్టాకిస్టులు కావలెను. షరతులకు, నిబంధనలకు వ్రాయండి


# గజరాజు

"ఈ చీకట్లోనా" అని చింతించసాగింది సరళ. కీచురాళ్ళ శబ్దం ఎక్కువవసాగింది. జింజరమని వృగాలు పరిగెడుతున్న చప్పుడు, దూరంలో ఏనుగు ఘీంకారపు శబ్దం వినపడింది. ఆమె సదానందం పక్కకు జరిగి నిలబడింది. ఆమె గుండెల్లో అదోరకమయిన గాబరా కలిగింది. సదానందం ఆమె భుజం మీద చేయివేసి "భయపడకు సరళా, నేనున్నానుగా" అన్నాడు. అతని చేతిస్పర్శ హాయిగా ఉన్నా, అయ్యన్న చూస్తున్నాడేమోనని ఆ చీకట్లో కూడా సిగ్గుపడిపోయింది సరళ.

అప్పుడే కుడివేపునున్న చెట్ల మధ్య నుండి కాగడాల వెలుగులాంటిది కనిపించింది. జీపులైట్లు వెలుగేనా, ఇంత మందంగా ఉందేమిటా అని సదానందం ఆలోచిస్తూండగానే అయ్యన్న గట్టిగా కేకపెట్టి

"పరిగెత్తిపోండి, ఏనుగు వస్తోంది! ఏదయినా పెద్ద చెట్టు ఎక్కి కూర్చోండి. తుపాకి పేల్చి ఏనుగుని భయపెడతాను........ వూ. తొందరగా."

అని అరిచాడు.

సదానందం, సరళ చేతిని పట్టుకొని ఎడం వేపుకి పరిగెత్తసాగాడు. చెట్ల వేరు తగిలి సరళ కిందపడింది. ఆమె చెప్పులు కాస్త వెనుకనే ఉండిపోయాయి. ముళ్లకి ఒరుసుకుని ఆమె చీర చిరిగిపోయింది. అయినా సదానందం ఆమె చేయి వదలకుండా గట్టిగా పట్టుకుని పరిగెత్తుతూనే ఉన్నాడు. నడవలేక, కాళ్ళలో శక్తి నశించిపోయి ఆమె గట్టిగా రోదించసాగింది. అది అరణ్య రోదనం.

అప్పుడే వారికి తుపాకి పేలిన చప్పుడు వినిపించింది. దానితోపాటు ఏనుగ ఘీంకారం కూడా విన్పించింది. మరింకో నాలుగడుగులు వేసేసరికి భూతంలాంటి చెట్టు కనిపించింది. సదానందం బూడ్సు తీసి పారేసి తను ముందు పెట్టెక్కాడు. క్రిందనున్న సరళను పైకి లాక్కున్నాడు. ఆమె మోకాలు, మోచేయి చెట్టుకు రాచుకుని రక్తం వచ్చింది. నొప్పితో సరళ మూలిగింది. సదానందం ఇంకా పైకెక్కి సరళనూ పైకి లాక్కున్నాడు. లావుగా, పెద్దగా ఉన్న రెండు కొమ్మలు ఒకదాని పక్కనొకటి ఆనుకొని ఉన్నాయి. అక్కడే కూర్చున్నారు వారిద్దరూ. అలసిపోయిన సరళ అతన్ని గట్టిగా కౌగలించుకుంది. సదానందం ఆమె తల నిమురుతూ "భయపడకు సరళా, ఇంకేమీ భయం లేదు." అన్నాడు.

రెండోమారు తుపాకీ పేల్చిన చప్పుడు వినిపించింది. అయ్యన్న ఎక్కడున్నారో తెలియదు. అతను కూడా ఏదయినా చెట్టు ఎక్కి ఉండాలి అనుకున్నాడు సదానందం. మదించిన గజరాజు తన కోపాన్నంతా ఆ కారు పైన తీర్చుకుంటోంది. పిచ్చెక్కినట్టుగా అటూ ఇటూ తిరుగుతోంది.

పైన గాఢాంధకారం, కింద వృత్యువులా కన పడ్డ గజరాజు, ఒంటి మీద గాయాలు, రక్తం, నొప్పి ఇన్నిటి మధ్యా ఆ అమృతక్షణంలో సరళ మనస్సు పునీతమయింది